సురజౌడ్మ వీధి

# ప్రత్యర్థులు



అల్లం రాజయ్య

లోక్‌సభ ఎన్నికల తుదివిడత ప్రచారఘట్టం ముగిసింది. దేశవ్యాపితంగా అనేకచోట్ల ఎన్నికల ప్రచార సభల్లో నిర్విరామంగా తిరిగి తిరిగి... గెలుపు ఓటముల సందిగ్ధ సందర్భంలోంచి... పార్లమెంట్‌లో తన తలపడవల్సిన, ఎదుర్కోవాల్సిన యుద్ధ బీభత్స పరిణామాలు, ప్రత్యర్థుల గురించి – తనకు తెలుస్తున్న ఈ సంక్లిష్ట సన్నివేశంలో తనెక్కడ ఎట్లా నిలబడి తలపడాలో నిర్ణయించుకోవడానికి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయంలో దిగాడు.

పూలదండలతో, తెచ్చిపెట్టుకున్న అధికార మర్యాదలతో తనవేపుకు వస్తున్న మనుషుల ముఖాలకేసి చూశాడు. అవే గిడుగుబారిన దిక్కుమాలిన ముఖాలు ఎట్లా రూపొందాయో? రబ్బరు ముఖాలు, సంవత్సరాల తరబడి లోపలిదంతా దాచుకొని కృత్రిమ ముఖాలతో బతకడం ఎంత కష్టం? పత్రికా విలేకరులు తోసుకొస్తున్నారు. తను బండముఖం పెట్టాలి. లేపోతే లక్ష కథనాలు, ఊహాగానాలు...

■ ■ ఎందుకైనా
మంచిదని
అతను
జనాలకు
నమస్కరించాడు ■ ■

వీళ్ళు ఒదలరు. తను దేన్నుంచైతే దూరంగా వుండాలని దేన్నైతే కాసేపు పక్కనపెట్టి – నిదానంగా ఆలోచించి... చించి ఒక్క ఉన్మత్త తుఫాను గాలిలోంచి కుట్రపూరిత, ఎత్తుకు పైఎత్తు రాజకీయాల్లోంచి – నటల్లోంచి, దొమ్మిలోంచి, గడబిడలోంచి, గందరగోళంలోంచి – "కాదు నీ కాళ్ళకింది భూమి కదులుతోంది. నువ్వు అడించిన పావులు పాములై విన్యాడిస్తాయని నిదానంగా, పకడ్బందీగా పావులు నువ్వే కదుపాలని" లోపలి పొరల్లో వణుకుడు.

"ఆ ఏడుగొండలవాడు చల్లగా చూస్తాడయ్యా! ఈసారి ఎలెక్షన్లో తమరి పార్టే గెలుస్తుంది" బండ ముఖాల కావల ఎవరో అంటున్నారు.

అటుకేసి చూశాడు. ఆ మందిలో అలాంటి మాట అనగల ముఖం తనకు కన్పించలేదు. ఆ గొంతు కొంచెం నిజాయితీగా వుందా? తనకు ఆ మాట కావాలని అతనికి తెల్సిందా? అసాధ్యుడే మొత్తానికి మనిషి కొంతు, తన ముఖం వీళ్ళకు...

ఖద్దరు బట్టల నాయకులు హడావిడి పడుతున్నారు.

తనకు సుదీర్ఘ సాధన ద్వారా అలవాటైన దాన్ని ముఖంమీదికి తెచ్చుకొని బోసినోటితో నిండుగా నవ్వి – కృత్రిమమని తెలిసిపోకుండా, కుత్సిత మని అనుమానపడకుండా, పెద్ద మనిషి తరహాగా "అందరికీ నమస్కారాలు – ఎన్నికల ఆఖరి ఘట్టం ముగిసి భగవదర్శనం కోసం వొచ్చాము" నిదానంగా చేతులెత్తి నమస్కరించాడు.

విలేకర్లు చుట్టుముట్టారు. బక్కచెంపలవాళ్ళు, చికిలికళ్ళ వాళ్ళు, జీబురుగడ్డం వాళ్ళు వీళ్ళకెంత ఆతురత – కొంపలు కాలిపోయినట్టు.. నవ్వొచ్చింది. ఉత్త ట్రాష్ ఒకళ్ళి మించినవాడు మరొకడు... తనెప్పుడో కథ రాద్దామనుకున్నాడు. చెత్త రాయడానికి – రాయడమంటే గోక్కోవడం, కేలుక్కోవడం. తనకు ఈ దురద వున్నది.

"నన్ను విసిగించొద్దు. నేను పూర్తిగా విశ్రాంతి కోసం వచ్చాను" అప్పటికే స్థానిక అధికారులు సెక్యూరిటీ గురించి గుసగుసలాడుతున్నారు. ఆందోళన పడుతున్నారు. హెలికాప్టర్ రడీగా వుంచారు. పోలీసు వలయం – మందిని దూరం కొడుతున్నారు... ముందుగా చెప్పాపెట్టాకుండా

■ ■

ఆ పక్క, ఈ పక్క
నిలుచున్న సాయుధ
పోలీసు బలగాలు...
అటుపక్క
అధికారుల్లు

■ ■

వచ్చిన ఇంత తొందరగా తెలిసిపోయింది.

"అయినా ఇంతమందికి ఎట్లా తెల్సింది?" నలో తను అనుకుంటూ హెలికాప్టర్ ఎక్కుతూ - ఎందుకైనా మంచిదని గుమిగూడిన జనాలకు చేతులూపాడు. విలేకర్లతో పోలీసులు ఘర్షణ పడు తున్నారు. తన ప్రమేయం లేకుండానే క్షణంలో క్కడ అత్యయిక పరిస్థితిలాగా బిగుసుకపో యింది.

రేణిగుంటలో హెలికాప్టర్ గాలిలోకి లేచింది. అంతకన్నాముందే మామూలు ట్రాఫిక్ నాపినార్లు కేబులు తిరుమల కొండ కేసి పరుగులు తీశాయి.

కొండమీద పద్మావతి గెస్టవుజ్ ఆగమేఘాల మీద ఖాళీ చేయించారు. గెస్టవుజు చుట్టు కమెండోలు, ఇతర సాయుధ పోలీసుల గస్తీ ఏర్పాటుచేశారు. గార్డెన్ నుంచి గెస్టవుజు దాకా వున్నదాని మూసి సీ సాయుధ పోలీసు పికెటింగ్ ఏర్పాటుచేశారు. అప్పటికప్పుడు కొండమీద వాతావరణం మారిపో యింది. ఎవరో అతిముఖ్యుడు వస్తున్నట్టుగా తెలిసిపోయింది.

చిటపటలాడే ఎండకాలం... అయినా కొండమీద చల్లగానే వుంది.

హెలికాప్టర్ దిగి ఊపిరి పీల్చుకున్నాడు. సలహాదారులు ఫోనులు గొణుగుడు, ఆతలాకుతలాలు, అభిప్రాయాలు, ఏదోవొక టెన్షన్, ఏదోవొక ఇష్యూ– వుందా? ఇక్కడ హాయిగా వుందా? ఆపక్క ఈపక్క నిలుచున్న సాయుధ పోలీసులు పందాలు... అధికారులు హడావుడి పడుతూ పరుగెత్తికొచ్చారు తన నడక తనను నడువనియ్యరు. అంతటా అన్నిటా జోక్యమే... ఇంకా స్థానిక రాజకీయ నాయకులు అందలేదు...

శ్రీగంట కొండ కిందకేసి చూశాడు... మబ్బుమా యలేని నీలాకాశం ఎండలో మెరుస్తోంది. పాము మెలికల్లాగా వున్న కొండ రోడ్డుమీద అనేక కార్లు కొంపలు మునిగినట్టు పరుగెత్తు కొస్తున్నాయి. వీళ్ళు తనకోసం వస్తున్నారా? వాళ్ళ వాళ్ళ కోసమే వస్తున్నారు. తనను ఎవరైనా ఎత్తుకపోతారనా? చంపుతారనా? ఇందిమంది సాయుధ – ఛ ఛ ఇదేమిటి ఇట్లా ఆలోచిస్తున్నారు.

మామూలు మనిషిగా – మామూలు మనిషంటే ఏమిటి? పరివేష్టి, వందిమాగద, జంబొట సహిత... లోలోపల ఈ మాటలకతీతంగా మబ్బులు గిరే ముకున్నట్టు, వరద వొత్తుకొచ్చినట్లు, సముద్రంలో తుపాను రేగినట్లు... ఒకటి రెండు మూడు విఠలా! పాండురంగా విఠలా! పండరీనాథా విఠలా! గాత్రం చెవుల్లో... వొద్దు వొద్దు. తెరిచాయి... ఇంతకన్నా ఆ చచ్చువుచ్చు మాటల్లో – జంతుముఖాలల్లో కలగల్సిపోవడం కూరుకపోవడం నయం... భయం...

తనకిష్టమైన భైరవిరాగం – బిస్మిల్లాఖాన్ నెనక్కి చేతులు కట్టుకొని కొండ మీదికి చూశాడు. గెస్టవుజు మీదుగా ఒక చిన్న తెల్లమేఘం విమానంలా ఎటో తేలిపోతోంది.. ఊరకనే బుసి పెదవులాడించాడు. మునలిరక్తంలో కొద్దిగా వేగం పెరిగింది... ప్రమాదం... ప్రమాదం నాలుగడుగులేస్తే – మెట్లు – మళ్ళీ గదుల్లోకి... ఎవరో ఏదో అంటున్నారు...

ఆగి ఎడంవేపున తోటకేసి తిరిగి 'చంద్రగిరి' వేపు దూరంగా చూపుసారించాడు... దూరంగా గర్భగుడి దగ్గర భక్తుల కోలాహలం విన్పిస్తోంది... పికెటింగ్ కావలకార్ల రద్దీ పెరుగుతోంది. దూరం నుంచి చాలామంది తననే చూస్తున్నారు. కాసేపు తోటంతా తిరిగితే భక్తుల్లో కలసిపోయి గోవిందా గోవిందా? ఏడుకొండలవాడా వెంకటరమణ తాను పాడగల్గితే... ఆ పారవశ్యంలో...

తను మనుషుల్లో ఎంత కలువాలని ఆరాటప డ్డాడో అంతదూరంగా సుదూరంగా తరిమివేయ బడ్డాడు. సృష్టిలో వుండే వైవిధ్యమిదేనా? ఈ చిత్రమైన విషాదం తన లోలోపల కొండలాగా పెరిగిపోయిందని ఎవరికి తెలియదు. ఎందుకిట్లా జరిగింది? ఎక్కడ జరిగింది? ఛ ఇవేం ప్రశ్నలు? ఈ ప్రశ్నలు ఎక్కడి నుండి వస్తున్నాయి?

**జాకీ ష్రాఫ్ రేడియో స్టేషన్**

అమితాబ్ ఎబిసిఎల్ సంస్థను స్థాపించి అప్పుల పాలయ్యాడు. జాకీష్రాఫ్ కూడా ఇటువంటిదే ఒక చానల్ ఏర్పాటు చేసే సన్నాహాల్లో ఉండి హఠాత్తుగా తన నిర్ణయాన్ని మార్చుకుని ఒక రేడియో స్టేషన్ని నెలకొల్పబో తున్నాడు. ఈ రేడియో స్టేషన్ ఇరవై నాలుగు గంటలు తన ప్రసారాల్ని నిర్వహిస్తుంది. ప్రతి రోజు ఒక గంట సేపు జాకీ ష్రాఫ్ (వ్యాఖ్యానం కూడా తప్పనిసరిగా ఉంటుంది. ప్రయివేట్ చానల్స్ జోరులో రేడియో స్టేషన్ ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.


మీ తల ఒక రాతిబండ కాదుకదా !
అన్ని కెమికల్ షాంపూలు
మీ తలకు పట్టిస్తే ఎలా ?




మృదువైన మీ చర్మాన్ని శిరజాలని కెమికల్స్‌తో బాధించకండి. షాంపూలయినా, సాధారణ హెర్బల్ పౌడర్లయినా ఒకటే. అందుకే మీ శిరోజాలకు, చర్మ సంరక్షణకు కావాలి, సహజ వనమూలికల సద్గుణ సమ్మేళనం - ధరణి ఇందులో వుంది శ్రేష్ఠమైన సపిండస్ ట్రిఫోలియాటస్.

DHARANI FILM INDUSTRY
ప్రతి శుక్రవారము రా. గం. 7.00 లకు
ప్రతి సోమవారము మ. గం. 12.30 లకు
జెమిని టి.వి.లో ప్రసారం

రూ. 2 లక్షలు బంగారు బహుమతులు గెలుచుకోండి.
1-12-1997 నుండి 31-3-1998 వరకు

ధరణి
* హెర్బల్‌పౌడర్ * ఆరానిక్ పౌడర్
Mktg. Office : Dharani Forestry & Orchards Limited.
Secunderabad - 500 080, A.P. Ph: 040-7530175 Fax::040-7530693
గమనిక: కూపన్స్ లేని స్టాక్ కూడా మార్కెట్‌లో కలదు.
First Time in India FARM TO HOME Eco-Friendly Herbal Powder
PROGRES

"ఇంకా బాగా డెవలప్ చేయాల్సివుంది' దేవాలయపు అధికారి ఏదో చెప్తున్నాడు.

"పిచ్చాడు విధులు మంజూరు చెయ్యాలనే అభ్యర్థన"

తను ఇంతకూ ఏదన్న చేశాడా? చెయ్యాలనుకొని యాతనపడ్డ దేదన్నా అయ్యిందా? అన్నింటిలోంచి పారిపోతూ ఏదీ చెయ్యకుండానే అన్నీ తెలుసుకుంటూ– గమ్మత్తేమిటంటే తను కావాలని వెండర్లాడిందేది అందలేదు... తనకందిందేది తృప్తి పరచలేదు... ఈ చిత్రమైన పరుగులో అలిసిపోయి చిత్రమైన నిర్లక్ష్యం వొచ్చిందా?... ఏదైనా చెయ్యటమంటే ఏమిటి?

"నన్ను పెళ్ళాడటం... నలువున హంతకుడివి – అన్నీకావాలి. నీకు ప్రేమతో సహా – కాని నలువున ఏది ఇవ్వవు" కొంచెం జీరబోయిన గొంతు...

తను నిర్వికారంగా... ఏమాత్రం ఎమోషన్ లేకుండా బహుశా ఎమోషన్నును రెచ్చగొట్టి చోద్యం చూడడం తనకాట. .. శాడిస్తుకన్నా చిట్టి పాదాలతో అటు పదడుగులు ఇటు పదడుగులు పచారు చేశాడు. గుల్‌మొహర్ రేకులు కొన్ని నెలమీద పడున్నాయి. ఆ చిట్టిపొట్టి పచారుకే అధికార్లు వెంట తిరిగారు.

వీళ్ళందరిని తోలేసి బయట కాస్సేపు కూర్చుంటే బావుండును. ఆ చెట్టు కింద నెత్తికింద చేతులు పెట్టుకొని హాయిగా. .. తను ఊళ్ళో వ్యవసాయం చేయించిన రోజుల్లో లాగా– గాఢ నిద్రపోతే – పోతే ఎంతబావుండును... నిదురరాదు. వొచ్చినా పడుకోనియ్యరు..." అద్భుతమైన గాలిమోత, పొగలు రేగే మేఘాలు అతగాన్ని ఊపాయి...

"వాడు మునలినక్క – మగుణాకర్ ఢిల్లీ బయలుదేరిండట. దివాన్, సింగ్, సింథియా ఒక్కొక్కడు ఒక్కొక్క బిగ్‌బుల్, సామ్రాజ్యం పోనీయనోయ్. నీకెందుకు వాళ్ళే తన్నుక చావనీయ్... ఎందుకు చావనియ్యాలి? నేనేం చెయ్యాలి? భూస్వాములు, జమిందారులు,



రిక్షారాణి

డింపుల్ కూతురు ట్వింకిల్‌కు పొగరని పేరు. ఆమె దానికి ఆత్మ విశ్వాసం అని పేరు పెట్టుకుంది. ఆమె కాలేజీల్లో చదువుకునేప్పుడు ఆటోలో కాలేజీకి వెళ్లేదట. కార్లున్నా కారులో తిరగని ట్వింకిల్‌ను ఫ్రెండ్సంతా రిక్షా రాణి అని పిలిచేవారట.

మార్వారీలు, సింధీలు, కచ్‌లు, బందీలు...కిస్సా కుర్సీకా. అమెరికా, జపాన్, జర్మనీ, రష్యా..."

"ఎస్ ఇదొక ఆట – క్రీడ... తను పావులు కదుపకుండా వుండలేడు. తన పుటుకే అంత కసా? ఎవరిమీద? ఎందుకు? ఎప్పుడు ఎట్లా రూపొందింది? ఈ ఆటలో తనెప్పుడు నిలబడ్డాడు?

శిథిల చంద్రగిరి మీదుగా చూపుసారించాడు... మద్రాసులో ఇంగ్లీషు వాళ్ళకు వ్యాపారహక్కు ఇచ్చిన దుర్గం – రాజు... ఉలిక్కి పడ్డాడు... తనకు ఇప్పుడు ఆ విషయం ఎందుకు గుర్తుకురావాలి?

తన వెనుక పరిచయమున్న పోలీసు బూట్ల చప్పుడు. ఆ చప్పుడు అర్థమేమిటి? 'సెక్యూరిటీ ప్రాబులమ్ సర్!"... అతని ముఖం చూల్లేదు

"పోవాలి... లోపలికి పోవాలి" నిఘా, భద్రత, బాడీగార్డ్స్, వాళ్ళమీద ఆఫీసర్లు అన్నీవున్నా... బుల్లెట్లకు గురై మరణించిన వాళ్ళంతా గుర్తొచ్చారు.

దూరంగా నిలుచున్న తన కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్న అధికారిని సైగచేసి పిలిచాడు.

"సాయంత్రం 7.00 గంటలదాకా ఏ అపాయింటుమెంటు లేదు బాగా అలసిపోయాను. కాశయ్యను 7.30కి, శేఖర్‌రెడ్డి 8. గంటలకు– దైవదర్శనం ఆ తరువాత– " లోగొంతుతో గొణిగాడు...

టకటక గునగున నాలుగడుగులేసి ఆగి తన వెనకనే వస్తున్న సెక్యూరిటీతో "దేవాలయ శాఖ అధికారిని పిలువు" మన్నాడు.

అధికారి పరుగెత్తుకొచ్చాడు.

"తెలుగు హాస్య సినిమాలుంటే, వాడెవడు యంగ్‌బాయ్ ప్రసాద్ అతనివి హాస్య సినిమాలు పంపు"

అధికారి ముఖంలో తేరుకోని అదేదో... దాన్ని చూడకుండానే పద్మావతి గెస్టవుజులోకి ప్రవేశించాడు.

** ** **

నెత్తిమీదకంటా వంగిన నల్లటి ఆకాశం – పడమర కొండ, తూరుపున కనుచూపుమేర దాకా విస్తరించిన పంట పొలాలు – గాఢమైన రంగుల... ఓ హోం హోం అదేదో మహద్భుతమైన మోతతో తడిగాలి విసురు...

మెలుకువవొచ్చింది. ఏర్‌కండీషనర్ శబ్దం... కలా? నిజమా? తనెక్కడున్నాడు? లేవబుద్ధికాలేదు... మళ్ళీ కళ్ళు మూతలుపడలేదు. తను బాగా అలిసిపోయాడా? హోరు... లోపలెక్కడో హోరు. తనెప్పుడు అలిసినట్టు కన్పించలేదు... పల్లె నుంచి ఢిల్లీ దాకా... నిముగు విరామంలేని నడకలో, పరుగులో, ఈ రెండూకాని, ఏ ఉద్వేగము, సహజమైనదేన్ని. సహజమైన పద్ధతిలో వ్యక్తపరుచలేదు లేదా? అవకాశం రాలేదా?

తనకెందుకు ఇలాంటి ప్రశ్నలు వస్తున్నాయి? ఇంతకూ తనెక్కడున్నట్టు? తుమ్మచెరువు పురా తన కట్ట మీద రాలచెట్టు... మొట్టమొదట దానికింద కూర్చుండి తనేమాలోంచిందు. తన పూర్వీకులు అదే వూరిలో వుట్టారనా? ఆ మట్టి మిద్దెల పురాతన వూరు మీద తనకెందుకంత మమకారం.

వొత్తిగిల్లాడు...

తన రొటీన్ టైం టేబుల్ నుండి, మరబొమ్మల్లాగా కార్యక్రమాలు గుర్తుచేసుకుంటూ వెంటపడే కార్యదర్శులను వొదిలి... వాటిని వొదిలాడా? తను వాటన్నిటిని కోరుకున్నాడా? లేదా? తనుదేన్ని కోరలేదు. కోరినవేవి అందలేదు... నవ్వడానికి ఏడ్చునిట్టు...

బెడ్‌మీద నుంచి లేచాడు. ఏర్‌కండీషనర్ ఆపు చేస్తే బావున్ను, బయట గాలిలో నడుస్తే బావుండును. టైమెంతయ్యింది? గోడగడియారంలో ఏడుగంటలు...

— మళ్లీ వచ్చే సంచికలో

